**271వ అధ్యాయం**

## ٢٧١ ـ بابُ النَّهْيِ عَنِ التَّجَسُّسِ وَالتَّسَمُّعِ لِكَلاَمِ مَنْ يَكْرَهُ اسْتِمَاعَهُ

## ఇతరుల తప్పు లెన్నటం, ఇతరులకు ఇష్టం లేకపోయినా వారి మాటల్ని వినటానికి ప్రయత్నించటం చేయరాదు

قَالَ اللهُ تَعَالى: ﴿وَلَا تَجَسَّسُوا﴾ [الحجرات: ١٢] وقَالَ تَعَالى: ﴿وَالَّذِينَ يُؤْذُونَ الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ بِغَيْرِ مَا اكْتَسَبُوا فَقَدِ احْتَمَلُوا بُهْتَانًا وَإِثْمًا مُبِينًا﴾ [الأحزاب: ٥٨].

దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"మీరు ఇతరుల రహస్యాలను దేవులాడకండి." *(హుజురాత్:12)*

"ఏ తప్పూ చేయకపోయినా విశ్వాసులైన స్త్రీ పురుషులకు మనస్తాపం కలిగించేవారు ఒక పెద్ద అభాండభారాన్ని, ఒక స్పష్టమైన పాప భారాన్ని తమ తలపై మోపుకున్నట్లే." *(అహ్‌జాబ్:58)*

١٥٧٢ ـ وعَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِيَّاكُمْ وَالظَّنَّ، فَإِنَّ الظَّنَّ أَكْذَبُ الحَدِيثِ، وَلَا تَحَسَّسُوا، وَلَا تَجَسَّسُوا وَلَا تَنَافَسُوا، وَلَا تَحَاسَدُوا، وَلَا تَبَاغَضُوا، وَلَا تَدَابَرُوا، وَكُونُوا عِبَادَ اللهِ إِخْوَاناً كَمَا أَمَرَكُم. المُسْلِمُ أَخُو المُسْلِمِ، لَا يَظْلِمُهُ،

1572. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: మీరు దురను మానాలకు దూరంగా ఉండండి. ఎందుకంటే విషయాల్లో అత్యంత అబద్ధమైన విషయం దురనుమానం. ఇతరుల తప్పుల్ని ఎన్నకండి. కూపీలు తీయకండి. ఇతరుల హక్కుల్ని కబళించే ప్రయత్నంలో ఒండొకరిని మించి పోవటానికి ప్రయత్నించకండి. పరస్పరం అసూయ చెందకండి. ద్వేషిం చుకోకండి. ఎడమొహం పెడ మొహంతో ఉండకండి. దైవదాసు

లారా! దేవుడు ఆదేశించినట్టు మీరు పరస్పరం అన్నదమ్ముల్లా ఉండండి. ముస్లిం ముస్లింకు సోదరుడు. తను అతనిమీద దౌర్జన్యం చేయరాదు. అతన్ని నిస్సహాయునిగా వదలిపెట్ట రాదు. అతన్ని అల్పునిగా భావించ రాదు. తఖ్వా (దైవభీతి) అనేది ఇక్క డుంటుంది. తఖ్వా అనేది ఇక్కడుం టుంది. ఈ మాట ఆయన తన ఛాతీ వైపు సైగ చేస్తూ చెప్పారు.

ఒక మనిషి తన తోటి ముస్లిం సోదరుణ్ణి చులకనగా చూడటం చాలు అతను చెడ్డవాడని చెప్పటానికి. ఒక ముస్లిం కొరకు తోటి ముస్లిం ధనమాన ప్రాణాలు నిషిద్ధం. దేవుడు మీ శరీరాలను, మీ ముఖాలను చూడడు. ఆయన కేవలం మీ హృదయాల్ని, మీ ఆచరణల్ని మాత్రమే చూస్తాడు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: “ఒకరి మీద ఒకరు అసూయ చెంద కండి. పగ పెంచుకోకండి. కూపీలు తీయకండి. ఇతరుల తప్పుల్ని దేవు లాడకండి. ఇతరుల్ని మోసగించే ఉద్దే శ్యంతో బేరం మీద బేరం చెప్పకండి. దైవదాసులారా! పరస్పరం అన్న దమ్ముల్లా బతకండి.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: పర స్పరం పలకరింపులు మానుకోకండి.

وَلَا يَخْذُلُهُ وَلَا يَحْقِرُهُ، التَّقْوَى هٰهُنَا، التَّقْوَى هٰهُنَا» وَيُشِيرُ إِلى صَدْرِه «بِحَسْبِ امْرِئٍ مِنَ الشَّرِّ أَنْ يَحْقِرَ أَخَاهُ الْمُسْلِمَ، كُلُّ الْمُسْلِمِ عَلَى الْمُسْلِمِ حَرَامٌ: دَمُهُ، وَعِرْضُهُ، وَمَالُهُ، إِنَّ اللهَ لَا يَنْظُرُ إِلى أَجْسَادِكُم، وَلَا إِلَى صُوَرِكُمْ، وَلٰكِنْ يَنْظُرُ إِلى قُلُوبِكُم وأَعْمَالِكُمْ». وفي رِوايَةٍ: «لَا تَحَاسَدُوا، وَلَا تَبَاغَضُوا، وَلَا تَجَسَّسُوا، وَلَا تَحَسَّسُوا وَلَا تَنَاجَشُوا وكُونُوا عِبَادَ اللهِ إِخْوَاناً». وفي رِوايَةٍ: «لا تَقَاطَعُوا، وَلَاتَدَابَرُوا، وَلَا تَبَاغَضُوا وَلَا تَحَاسَدُوا، وَكُونُوا عِبَادَ اللهِ إِخْوَاناً». وفي رِوايَةٍ: «لَاتَهَاجَرُوا وَلَا يَبِعْ بَعْضُكُم عَلَى بَيْعِ بَعْضٍ». رواه مسلم بكلِّ هذه الروايات، وروى البخاريُّ أكثَرَها.

ఒకరు బేరమాడుతున్నప్పుడు అతనికి వ్యతిరేకంగా బేరమాడకండి. ఈ ఉల్లేఖనాలన్నీ ఇమామ్ ముస్లిం వివరించినవి. వీటిలో ఎన్నో ఉల్లేఖనాల్ని ఇమామ్ బుఖారీ కూడా పేర్కొన్నారు.

*(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

పై హదీసులో చేయబడిన బోధనల మొదటి ఉద్దేశ్యం, ముస్లింల మానమర్యాదలను రక్షించటం. అనవసరంగా దురనుమానాలకు లోనవటం, తప్పులెన్నటం ఒక ముస్లిం మానమర్యాదలకు విరుద్ధం. అందుకని వాటి నుంచి వారించటం జరిగింది. పోతే రెండో ఉద్దేశ్యం; ఇస్లామీయ సౌభ్రాతృత్వాన్ని రక్షించటం. అందుకే ముస్లిం మీద దౌర్జన్యం చేయటాన్ని, అతన్ని నిస్సహాయునిగా వదలిపెట్టటాన్ని, చులకనగా చూడటాన్ని, అతని మీద గర్వాన్ని ప్రదర్శించటాన్ని వారించటం జరిగింది. ఒక ముస్లిం ధనమాన ప్రాణాలను ఇతరముస్లిం కొరకు నిషేధించటం జరిగింది. ఇతరుల్ని మోసపుచ్చే ఉద్దేశ్యంతో వస్తువుల ధరల్ని ఎక్కువ పలికించటం వల్ల, ఒకరి బేరానికి వ్యతిరేకంగా బేరమాడటం వల్ల ప్రజల్లో పరస్పర విద్వేషవైషమ్యాలు రగులుకుంటాయి. అందుకని వాటి నుండి కూడా వారించటం జరిగింది.

1573. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ముఆవియా (రజి) తెలియజేశారు: నువ్వు గనక ముస్లింల లోపాలను ఎన్నటానికి ప్రయత్నిస్తే నువ్వే వారిని పాడుచేస్తావు. లేదా త్వరలోనే నువ్వు వారిని పాడు చేస్తావు. (ఇది సహీహ్ కోవకు చెందిన హదీసు. అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు.)

١٥٧٣ - وَعَنْ مُعَاوِيَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِنَّكَ إِنِ اتَّبَعْتَ عَوْرَاتِ المُسْلِمِينَ أَفْسَدْتَهُمْ، أَوْ كِدْتَ أَنْ تُفْسِدَهُمْ» حديثٌ صحيحٌ. رواه أبو داودَ بإسنادٍ صحيحٍ.

*(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఒక వ్యక్తి ఇతరుల లోపాలను తెలుసుకోవటానికి ప్రయత్నిస్తే అది చూసి ఇతరులు

కూడా అదేపని మొదలెడతారు. దానివల్ల సమాజంలో ఎంతటి కల్లోలం వ్యాపిస్తుందో వివరించ నక్కర్లేదు. అందుకే షరీఅత్ ఇతరుల తప్పుల వెంట పడవద్దని చెబుతోంది.

١٥٧٤ - وعَنِ ابْنِ مسعودٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّـهُ أُتِيَ بِرَجُلٍ فَقِيلَ لَهُ: هٰذَا فُلانٌ تَقْطُرُ لِحْيَتُهُ خمراً، فَقَالَ: إِنَّا قَدْ نُهِينَا عَنِ التَّجَسُّسِ، وَلٰكِنْ إن يَظْهَرْ لَنَا شَيْءٌ، نَأْخُذْ بِهِ. حَدِيثٌ حَسَنٌ صَحِيحٌ. رواه أبو داودَ بإسنادٍ عَلى شَرْطِ البخاريِّ ومسلمٍ.

1574. హజ్రత్ అబూ మస్వూద్ (రజి) కథనం ప్రకారం ఆయన దగ్గరికి ఒక మనిషిని తీసుకురావటం జరిగింది. అతని గడ్డం నుంచి మద్యం చుక్కలు పడుతున్నాయని కూడా ఆయనతో చెప్పటం జరిగింది. అప్పుడాయన ఇలా అన్నారు: ఇతరుల తప్పుల వెంట పడకుండా మమ్మల్ని వారించటం జరిగింది. ఒకవేళ ఏదయినా తప్పు మన ముందుకు వస్తే అప్పుడు మనం దానిమూలంగా వారిని పట్టుకోవచ్చు.

ఈ హదీసు హసన్ సహీహ్ కోవలకు చెందినది. దీనిని అబూదావూద్ బుఖారీ ముస్లింల నియమాలకు అను గుణంగా ఉన్న ఒక 'సనదు' ఆధారంగా వెలికితీశారు.

*(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

1) ఈ హదీసులో ఇస్లాం ఆదేశిస్తున్న ఒక పనిని దైవప్రవక్త సహచరులు ఆచరించిన తీరు వివరించబడింది. ఆయన సహచరులు ఇస్లామీయ విధి నిషేధాలను తు.చ. తప్పకుండా పాటించేవారు.

2) నిందితుల్ని కేవలం అనుమానం మీద శిక్షించటం, మందలించటం చేయకూడదు. శిక్ష విధించటం కోసం సరైన ఆధారాలు కావాలి.